పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి-ఆత్మకూరు

మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎరుదుగా రోడ్డుపై పెద్ద గొయ్యి ఏర్పడింది. పైపులైన్ పగిలిపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. దీంతో వాహనదారులు, కాలినడకన వెళ్తేవారు ప్రమాదాల బారిన పడుతున్నారు. వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇదే దారిలోనే అధికారులు వెళ్లి.. వస్తున్నా పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్‌లైన్ మరమ్మతులు చేయడంతోపాటు గుంతను పూడ్చాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా ఉన్న గొయ్యి

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం...

న్యాయం చేయకపోతే ఆందోళనలు తీవ్రతరం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్

బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్

ప్రజాశక్తి-హిందూపురం

పేదలు వేసుకున్న గుడిసెలను అధికారులు కర్కశంగా రాత్రికి రాత్రే తొలగించారని ఈ విషయంలో ఎవరు అధైర్య పడకూడదని, సిపిఎం అండగా ఉంటుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ బాధితులకు ధైర్యం చెప్పారు. హిందూపురం పట్టణ పరిధిలోనికొల్లకుంట సమీపంలో సుమారు 8.5 ఎకరాల ప్రభుత్వ భూమిలో గత 8 నెలల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి పట్టణంలోని 446 నిరు పేద కుటుంబాలకు భూమిని పంచారు. అందులో పేదలు గుడిసెలు వేసుకున్నారు. ఆ గుడిసెలను రెవిన్యూ, పోలీస్ అధికారులు జెసిబిలను పెట్టి తొలగించారు. ఈ నేపథ్యంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ బాధితులను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతు సొంత ఇల్లు లేని నిరు పేదలకు ఇంటి స్థలాలను కేటాయించాలని అధికారులు, పాలకుల చుట్టు తిరిగినా ప్రయోజనం లేకపోయిందన్నారు. సర్వే నెంబరు 21, 23 - 3లో సుమారు 8.5 ఎకరాల భూమికి గతంలో పేదలకు ప్రభుత్వం సాగు పట్టా ఇచ్చిందన్నారు. ఆ భూమి సాగులో లేకపోవటంతో అందులో పేదలు 8 నెలల క్రితం గుడిసెలను వేసుకున్నారు. అప్పటి నుంచి ఏ అధికారి సైతం అక్కడికి వెళ్లి ఖాళీ చేయమని చెప్పలేదన్నారు. ఈనేపథ్యంలో ఉన్న ఫలంగా రెండు రోజుల క్రితం పరాయి దేశస్తులపై యుద్ధం చేసినట్లు పోలీసులు, అధికారులు అర్ధ రాత్రి వచ్చి జెసిబిలతో గుడిసెలను కూల్చారన్నారు. ఈ చర్యల వెనుక ఎవరి హస్తం ఉందని ప్రశ్నించారు. ఈ విషయాన్ని బట్టి చూస్తుంటే అధికారులకు ప్రజలపై కక్ష సాధింపు తప్ప బాధ్యత లేదనిపిస్తోందని విమర్శించారు. లక్షలాది రూపాయాలు వడ్డీలకు తీసుకువచ్చి వేసుకున్న నివాసాలను కూల్చడంతో పాటు ఇంట్లో ఉన్నా వంట సామాన్లు జెసిబిల కిందకు పడి పనికి రాకుండా పోయాయన్నారు. హిందూపురం నియోజకవర్గ ప్రజలు టిడిపికి వరుస విజయాలను అందిస్తున్నా పేదలపై జూలుం చలాయించడం తగదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వెంటనే ఇంటి పట్టాలను ఇవ్వడంతో పాటు జరిగిన నష్టానికి నష్ట పరిహారం ఇస్తు, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే బాలకృష్ణ స్పందించి పేద ప్రజలకు న్యాయం చేయకపోతే చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టి టిడిపి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జెడ్ పి శ్రీనివాసులు, రమణ, బాబావలి, నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

తొలగించిన గుడిసెలను పరిశీలిస్తున్న రాంభూపాల్

సొంత ప్రాంతానికి ప్రాధాన్యతనిచ్చేరా..?

నేడు రాష్ట్ర బడ్జెట్

తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-అనంతపురంప్రతినిధి

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై ఆర్థిక మంత్రిగా నున్న పయ్యావుల కేశవ్ నేడు రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్‌లో సొంత జిల్లాకు ఏ మేరకు ప్రాధన్యతనిస్తారన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. ఆర్థికమంత్రి పదవిని జిల్లా నుంచి చేపట్టిన వారిలోనూ ఆయనే తొలి వ్యక్తిగానూ ఉన్నారు. జూన్‌లోనే ఏర్పాటైన తెలుగుదేశం ప్రభుత్వం బడ్జెట్‌ను ఇది వరకే ప్రవేశపెట్టాల్సి ఉంది. అయితే దాన్ని యధావిధిగా మూడు నెలలపాటు అదనంగా కొనసాగించారు ఇప్పుడు మార్చి వరకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

సాగునీటికి ప్రాధానత్యనిచ్చేరా ..?

అనంతపురం జిల్లా అంటూనే నిత్యం కరువు గుర్తుకు వస్తుంది. ఈ జిల్లాలో సాగు,తాగునీటికి అవసరాలు చాలా ఎక్కువగానున్నాయి. అయితే సాగు, తాగునీటి ప్రాజెక్టులన్నీ కూడా గత కొన్ని సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేయబడుతున్నాయి. దీంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాగు,తాగునీటికి ఇక్కట్లు తప్పడం లేదు. ప్రధానంగా తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ నిర్వహణ అధ్వాన్న స్థితిలో ఉంది. ఆధునీకరణ పనులు గత ప్రభుత్వం రద్దు చేసింది. కనీస నిర్వహణకైనా రూ.35 కోట్లు అవసరమని ప్రతిపాదనలను జలవనరుల అధికారులు ప్రభుత్వానికి పంపారు. ప్రభుత్వం మంజూరు చేస్తూ ఇది వరకే ఉత్తర్వులిచ్చింది. ఈ నేపథ్యంలో ఈ నిధులను బడ్జెట్‌లో కేటాయిస్తుందా లేదా అన్నది చూడాల్సి ఉంది. పూర్తి స్థాయి ఆధునీకరణకు ఏదైనా ప్రకటన వస్తుందా అన్న విషయంపై జిల్లావాసులు ఆశగా ఎదురు చూస్తున్నారు. పిఎబిఆర్ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యంతో నింపేందుకు భూసేకరణతోపాటు జివెూమెవ్రైన్ చేపట్టాల్సి ఉంది. దానిపై బడ్జెట్‌లో ఏ రకమైన చర్యలుంటాయన్నది చూడాల్సి ఉంది. గత టిడిపి ప్రభుత్వం హంద్రీనీవా ప్రాజెక్టు ప్రవాహ సామర్థ్యం పెంపుదల చేపట్టి ఉండింది. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి దీని సామర్థ్యాన్ని ఆరు వేల క్యూసెక్కులకు పెంచుతామని ప్రకటించడమే కాకుండా టెండర్లు ఆహ్వానించింది. పనులు మాత్రం చేపట్టలేదు. ఈ బడ్జెట్‌లో హంద్రీనీవాపై ఏ మేరకు ప్రాధాన్యతనిస్తారనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

తాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి దయనీమే.

సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితిపై విధంగా ఉంటే తాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి ఇంచుమించు అదే విధంగా ఉంది. సత్యసాయి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి చాలా దశాబ్ధాలు అయిన నేపథ్యంలో పైపులైన్‌లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇది కాకుండా ఇక సిపిడబ్లు స్కిమ్‌ల్లోనూ మోటర్లు, ఫిల్టరు బెడ్లు కూడా దెబ్బతిన్నాయి. సాక్షాత్తు ఆర్థిక మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉరవకొండ నియోజకవర్గానికి తాగునీటికి అందించే ప్రాజెక్టులే దెబ్బతిన్నాయని ఆయన స్వీయ పరిశీలనలో తేలింది. ఇప్పుడు ఈ ప్రాజెక్టులకు ఆయన నిధుల కేటాయింపులు చేస్తారా లేదా అన్నది చూడాల్సిఉంది. ఏది ఏమైనా ఆర్థిక మంత్రిగా పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టే తొలి బడ్జెట్ ఏ విధంగా ఉండనుందని జిల్లావాసులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు

సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా : డీఎస్పీ

ప్రజాశక్తి-యల్లనూరు

మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బందికి సూచించారు. ఆదివారం మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామలైన తిమ్మంపల్లి, బొప్పేపల్లి, గొడ్డుమర్రిలో డీఎస్పీ పర్యటించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో ట్రబుల్ మాంగర్స్‌కు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. అలాగే మట్కా, పేకాట, మద్యం అక్రమ రవాణా, బెట్టింగ్ వంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఇకపోతే పోలీస్‌స్టేషన్ ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గొడ్డుమర్రి గ్రామంలో ఇటీవల గొడవ పడ్డ రెండు వర్గాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ సత్యబాబు, ఎస్ఐ శ్రీరామప్రసాద్, హేమాద్రి, ఎఎస్ఐలు పోలీసులు ఉన్నారు.

పుట్లూరు : మండలంలోని మడ్డిపల్లి గ్రామాల్లో అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆదివారం పర్యటించారు. ఇందులో భాగంగా ఈ మధ్యకాలంలో అరటి తోటల్లో కేబుల్ వైర్ల చోరీలు, మృతిచెందిన మహిళ కేసుపై విచారణ చేపట్టారు. అనంతరం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. డీఎస్పీ వెంట పుట్లూరు సర్కిల్ సిఐ పి.సత్యబాబు, ఎస్ఐ హేమాద్రి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమం ఆదివారం జిల్లాలో కొనసాగింది. ఇందులో భాగంగా సిపిఎం నాయకులు ఇంటింటికీ ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలు పంచుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా శింగనమల మండలంలోని కల్లుమడి నుంచి గుమ్మేపల్లి గ్రామానికి సిపిఎం నాయకులు వెళుతుండగా రోడ్డుపై పెద్ద గుంతను గమనించారు. అక్కడ తమ నిరసన తెలిపారు. తర్వాత ప్రమాదాలు జరగకుండా గోతికి కర్రలు అడ్డుగా పెట్టారు.

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఐక్యంగా పోరాడుదాం

మహాసభలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్. ప్రసాద్

కదిరిలో యుటిఎఫ్ 50వ స్వర్ణోత్సవ జిల్లా మహాసభలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ఐక్యమత్యంగా పోరాడుదామని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూటీఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా మహాసభలు ఆదివారం కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ స్వర్ణోత్సవ మహాసభలకు ముఖ్య అతిథులుగా హాజరైన యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈసందర్భంగా అంబేద్కర్ సర్కిల్, ఇందిరాగాంధీ సర్కిల్, టవర్ క్లాక్ కాలేజ్ సర్కిల్ మీదుగా మహాసభ ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి, కోశాధికారి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా మహాసభల్లో కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ అలుపెరగని పోరాటాలు కొనసాగిస్తోందన్నారు. ఉపాధ్యాయులు అనేక సంక్షేమాలు, అభివృద్ధి పొందారంటే యుటిఎఫ్ చేసిన పోరాటాల ఫలితమే అన్నారు. నేటికీ ప్రభుత్వ విద్యా రంగంలో అనేక ఇబ్బందులు ఉన్నాయని వాటిని అధిగమించి ముందుకు సాగాలంటే ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేయాల్సుందన్నారు. పాలక ప్రభుత్వాలు జాతీయ నూతన విద్యా విధానం అనుసరిస్తూ ప్రభుత్వ బడులను ఎత్తివేసి తమ బాధ్యత నుంచి తప్పుకునేందుకు అనేక విధాలుగా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ పూర్తిగా దెబ్బతినిందని అన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయకుండా, బోధనా సమయాన్ని ఆప్‌ల పనిభారంతో, ఆన్‌లైన్‌వర్క్ తో వధా చేస్తోందన్నారు. అపార్ పనిని సరళీకరణ చేసి, గడువు పెంచాలని కోరారు. 117 జీవో వల్ల ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించే పరిస్థితి ఏర్పడిందని దానివల్ల ఉపాధ్యాయులపై పని భారం పెరిగిందని అన్నారు గతంలో మాదిరిగానే ప్రైమరీ. అప్పర్ ప్రైమరీ, హై స్కూల్ వంటి విధానాన్ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పడం శుభ పరిణామమే అన్నారు. అయితే ఆ నెపంతో ప్రభుత్వ బడులను ఎత్తివేసే ప్రమాదం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేస్తామని చెబుతున్నారని, తక్కువ సంఖ్య ఉన్న అప్పర్ ప్రైమరీ స్కూల్లో కూడా ఎత్తివేస్తామని సంకేతాలు వస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ బడుల్లో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారన్న లెక్కలను ప్రభుత్వం చెప్పకుండా దాటవేస్తోందన్నారు. విద్యార్థులు తగ్గిపోతే ప్రభుత్వం బడులను కూడా తొలగించే ప్రమాదం ఉందని కావున ఉపాధ్యాయులగా ప్రభుత్వ బడులను కాపాడుకోవడానికి నిబద్ధతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం హక్కులు విధులు కోసమే కాకుండా సామాజిక బాధ్యతగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యా వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందన్నారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు 5 నెలలు కావస్తున్నా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐఆర్ ప్రకటించలేదని అసలు పిఆర్‌సి ఊసే లేకుండా ఉద్యోగ ఉపాధ్యాయులను ఈ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి కోటేశ్వరప్ప మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు దాదాపు 20 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సింది ఉందని, అందులో కేవలం రూ. 350 కోట్లు మాత్రమే చెల్లించారని తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆకట్టుకున్న నత్యాలు

యుటిఎఫ్ జిల్లా మహాసభలను పురస్కరించుకొని నిర్వహించిన ర్యాలీలో, మహాసభలలో చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తాహిర్ అలీ, శ్రీనివాసులు, భాషా, మనోహర్, నాగరాజు,అనిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా భూతన్న, అధ్యక్షులుగా శెట్టిపి జయచంద్రారెడ్డి, సహాధ్యక్షులుగా బాబు, సీతామహాలక్ష్మి, ప్రధానకార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా శ్రీనివాసులు, జిల్లాకార్యదర్శులుగా.తాహీర్ వలీ, రమీజాబీ, శివశంకర్, లక్ష్మీ నారాయణ, నరేష్ కుమార్, వైవి. సుబ్బా రెడ్డి, అనీల్ కుమార్, లతా దేవిని ఎన్నుకున్నారు. అదే విధంగా రాష్ట్ర కౌన్సిలర్లుగా మారుతీ శ్రీనివాస్, మేరీ వర కుమారి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా మహాంతేశ్వర, సభ్యులుగా ఆంజనేయులు, రామకృష్ణ నాయక్, సురేష్, చాంద్‌బాషా, మల్లికార్జున, ఆదినారాయణ, క్రిష్టప్పను ఎన్నుకున్నారు. మహిళా కమిటీ కన్వీనర్‌గా హసీనా బేగం, సిపిఎస్ కమిటీ కన్వీనర్‌గా సునీల్ కుమార్, మున్సిపల్ కమిటీ కన్వీనర్‌గా రామాంజి నేయులు, సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా గంగాధర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు, జిల్లావ్యాప్తంగా వచ్చిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

ర్యాలీలో పాల్గొన్న నాయకులు

ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్

104 సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా 104 ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 104 మొబైల్ మెడికల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి అధ్యక్షతన ఆదివారం నగరంలోని కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 104 ఉద్యోగులు దాదాపు 16ఏళ్లుగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. కోవిడ్ సమయ ంలో, భయంకరమైన తుఫాన్ సమయాలు, అనేక ఎమర్జెన్సీల్లో భయపడకుండా 104 ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. వీరందరూ చాలీచాలని వేతనాలతో వెట్టి చాకిరీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ఉద్యోగులను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించకపోవడం దుర్మార్గమన్నారు. 104 సర్వీసులను గతంలో మాదిరి నిర్వహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా నిర్వహించాలని, అరబిందో యాజమాన్యం చెల్లించాల్సిన బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, 2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్, డిఇఒలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇంక్రిమెంట్లు, అరియర్స్‌ను చెల్లించాలని, అర్హతను బట్టి స్లాబ్ అమలు చేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ యాజమాన్య వాటాను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని, వాహనాలకు ఫిట్‌నెస్, బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామాంజనేయులు, ఇర్ఫాన్, 104 అధ్యక్షులు శివకృష్ణ, ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, కోశాధికారి కిషోర్‌బాబు, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సింహా, ప్రవీణ్, మానస షబానా, శ్రావణి, సుధారాణి, విజయలక్ష్మి, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు

శింగనమల : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పిలుపుమేరకు టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు చేపట్టారు. ఇందులో భాగంగా టిడిపి నాయకులు కాయల రమణయాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెన్నయ్య, జయరామ్‌యాదవ్, ప్రతాప్, రామన్నయాదవ్, వెంకటరమణ యాదవ్, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE, ANANTHAPURAMU
(In the matter Property of relating to tha Prithvi M.Samudrala)
G.W.O.P. No: 68/2024

Between:
Aparna Pandit W/o late Manohar Samudrala Plot No:136 & 137, Flat No:101, Revathi Nilayam IV Phase, KPHB Colony, Hyderabad. **...Petitioner**
And
Nil **...Respondents**

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై నెంబరు కేసులో మైనరు అయిన **Prithvi Manohar Samudrala** కు సంబంధించిన బాగము ఆస్తిని అమ్ముటకు పై కోర్టులో అర్జీదారురాలు అర్జీదాఖలు చేసి యున్నారు.సదరి కేసు 28/11/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలున్నచో స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు అర్జీదారురాలు పరంగా తీర్మానింతురని తెల్పడమైనది.

SCHEDULE
Property situated in the RD and SRD of Anantapuramu and within the corporation limits of Property Anantapuramu;
Ward No: T.S.No:
Old-1 135/2 Ac.7.34 cents out of
New-1 140/1 it Ac.0.05 1/2 cents or 0.022 Hs;
Present-1 Plot No:7;
Bounded by: East-33 feet road; South-Plot No:6; West-House of Chennareddy and mary;-North-Plot No:8;
Measurements: East-West: 60 feet or 18.01 meters; North-South: 40 feet or 12.35 meters; Total: 0.05 1/2 cents;(out of it minor has got 1/9 th share)
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.SURESH KUMAR, Advocate, Ananthapuramu.Cell:9440204098

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE, ANANTHAPURAMU
I.A.No: 909/2024 in A.S.No:Nil/2024
Between:
Basappagari Suvarna **...Petitioner/Appellant**
And
Basappagari Basi Reddy and others **...Respondents/Petitioners**
Notice To Respondant No:2 & 3
R2:Basappagari Manjunath Reddy @ Manjunath S/o Basappagari Linga Reddy R/of Nagireddypalli Village, Bramhasamudram Mandal.
R3:Basappagari Gangamma W/o Basappagari Linga Reddy Mamiduru Village, Bramhasamudram Mandal, Ananthapuram Dist.
పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తము 20-11-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
R.YERRISWAMY, Advocate, Ananthapuramu. Cell:9440255096

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE, ANANTHAPURAMU
E.P.No: 516/2023 in A.A.No:1476/2020
Between:
M/s Shriram Finance Ltd. Guntakal Branch Rep.by its spl. power of Attorney/Authorized Signatory G.Raghavendra **...Decree Holder**
And
Vadde Krishnaveni and others **...Judgement Debtors**
Notice To J.Dr No:3
J.Dr3:Hanchanhal Bande Gowd S/o H.Mallanna Gowd, H.No:5-0, Undabanda Village, Vidapanakal Mandal, Ananthapur Dist.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 21-11-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.PRABHAKAR REDDY, Advocate, Ananthapuramu. Cell:9441380404

IN THE COURT OF THE PRL.SENIOR CIVIL JUDGE, ANANTHAPURAMU
I.A.No: 337/2018 in O.S.No:543/2012
Between:
Smt.Bandi Renuka **...Petitioner/Plaintiff**
And
Boya Chinna Ramudu died by L.Rs Byalla Yallamma and others **...Respodants/Defendants**
Notice To Respondant No:4
R4:Byalla Adinarayana S/o Late B.Anjaneyulu R/of Krishnapuram Village, Garladinne Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో 4వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 14-11-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
N.P.SRINIVASULU, Advocate, Ananthapuramu. Cell:9440753607

IN THE COURT OF THE PRL.SENIOR CIVIL JUDGE, ANANTHAPURAMU
O.S.No:559/2015
Between:
J.Basheer Ahammad **...Plaintiff**
And
Bheemla Naik (died) S.V.Lakshmi Bai and others **...Defendants**
Notice To Defendant No:3,4,6&7
D3:Suseela Bai D/o Late Bheemla Naik
D4:S.Nagaraju Naik S/o Late Bheemla Naik
D6:L.Leelavathi Bai D/o Late Bheemla Naik
D7:V.P.Purushotham Naik S/o Late Bheemla Naik
All are R/of Ratibavi Vanka Village Bondanakal, Rayadurgam Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 15-11-2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
R.YERRISWAMY, Advocate, Ananthapuramu. Cell:9440255096

మోసపూరిత విధానాలను వ్యతిరేకించాలి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత విధానాలను వ్యతిరేకించాలని సిపిఎం 1వ నగర కమిటీ కార్యదర్శి రామిరెడ్డి విమర్శించారు. ఆదివారం నగర కమిటీ పరిధిలోని శ్రీశ్రీ.నగర్, గంగానగర్, జానకిరామ్ నగర్, హెచ్‌ఎల్‌సి కాలనీ, అరుణోదయ కాలనీల్లో ప్రజాపోరు కార్యక్రమం కొనసాగింది. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పోయి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన పాత విధానాలనే అమలు చేస్తోందని విమర్శించారు. ముఖ్యంగా కరెంటు ఛార్జీలను పెంచబోమని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబు ట్రూ అప్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో యూనిట్‌పై రూ.1:50 వరకూ పెంచి ప్రజలపై తీవ్రభారం మోపుతున్నారన్నారు. వీటికితోడు నిత్యావసర సరుకులు ధరలను అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. మహిళలు, దళితులు, చిన్న పిల్లలపై హత్యలు, హత్యాచారాలు, దాడులు జరుగుతున్నా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదన్నారు. ఇకపోతే నగరంలో పేదలు నివసిస్తున్న ప్రాంతాల్లో రేషన్ సక్రమంగా పంపిణీ చేయడం లేదన్నారు. కొందరు రేషన్ డీలర్లు ఏకంగా మీరు తమ పార్టీకి ఓటు వేయడం లేదని, రేషన్ ఇవ్వమని తెగేసి చెబుతున్నారని ఆరోపించారు. ఇదే పద్ధతి భవిష్యత్తులో కొనసాగితే రేషన్ బియ్యం కోసం పెద్దఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 14న ఆర్‌డిఒ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు వెంకటనారాయణ, ప్రకాష్, వలి, నగర కమిటీ సభ్యులు మసూద్, వెంకటేష్, జీవా, నూరుల్లా, శాఖా కార్యదర్శులు కుమార్, రామాంజినేయులు, రాఘవ, హరి, మోహన్, హాజీవలీ, నరసింహులు, నాగరాజు, షరీఫ్, చంద్ర, వలి, అరుణోదయ కాలనీ ఐద్వా నాయకులు ఫక్రుణ్ణీ, లక్ష్మి, సఫియా, ఫాతిమా, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 14న నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప పిలుపునిచ్చారు. ఈమేరకు ఆదివారం మండల కేంద్రంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెనుభారాలు మోపుతున్నాయన్నారు. అంతేగాకుండా ధరలను అదుపుచేయడంలో పూర్తిగా విఫలమయ్యాయయన్నారు. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికే ఈనెల 14న మండల కేంద్రంలో

'ప్రజాపోరు'లో సిపిఎం నాయకులు

నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రుద్రాక్షల కుల్లాయప్ప, సీనియర్ నాయకులు వీ.శివారెడ్డి, మండల నాయకులు డి.శ్రీనివాసులు, సి.నాగేంద్ర, నెట్టికంటయ్య, పుల్లయ్య, సంజీవరెడ్డి, చెన్నప్ప, నడిపక్క, వెంకటలక్ష్మి, వెంకట కొండ, సాలమ్మ, హరికృష్ణ, వేణుగోపాల, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమం ఆదివారం మండలంలోని కల్లుమడి గ్రామంలో సాగింది. ఇందులో భాగంగా కల్లుమడి గ్రామం నుంచి గుమ్మేపల్లి మెయిన్ రోడ్డు ఇరువైపులా పెరిగిన కంపచెట్లను పరిశీలించారు. దీనికితోడు గుంతలమయమైన రోడ్డును పరిశీలించి ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నడిరోడ్డుపై ఉన్న గుంత వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాల రంగయ్య, మండల కార్యదర్శి భాస్కర్, నాయకులు రామాంజనేయులు, కుళ్లాయిస్వామి, మునెప్ప, కేసన్న, నారాయణ, కేసన్న, వెంకట్‌రాముడు, చంద్ర, నాగరాజు, సుంకన్న, శ్రీనివాసులు, కొండారెడ్డి, సూర్యప్రకాష్, వెంకటస్వామి, ఆంజనేయులు, కుళ్లాయిస్వామి, లక్ష్మీనారాయణ, ఓబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేయనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా పట్టనంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఇందుకు సంబంధించిన పోస్టర్లును విడుదల చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల జీవితాలతో చెలగాటమాడటం తగదన్నారు. ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలు ఇస్తూ అధికారం వచ్చిన తర్వాత విస్మరించడం అలవాటుగా మారిందన్నారు. ముఖ్యంగా విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలను ప్రభుత్వమే భరించాలన్నారు. ఉచిత ఇసుకను తక్షణమే

ఆత్మకూరులో పోస్టర్లను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

అనంతపురంలో మాట్లాడుతున్న సిపిఎం 1వ నగర కమిటీ కార్యదర్శి రామిరెడ్డి

అమలు చేయాలని, పెరిగిన నిత్యావసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, రైతుసంఘం నాయకులు జ్ఞానమూర్తి, మురళి, వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆర్‌డిటి ఆసుపత్రి, ముందు ఉన్న వ్యాపార సముదాయాలతోపాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో సిపిఎం నాయకులు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అచ్చుత్ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు కరెంటు ఛార్జీలను పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చాక ట్రూఅప్ ఛార్జీల పేరుతో పేదలపై భారం మోపడం బాధాకరమన్నారు. వీటితోపాటు నిత్యావసర ధరలను అదుపు చేయాలని, ఇసును ఉచితంగా అందించాలని, మద్యం దుకాణాలను నియంత్రించాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఈనెల 14న పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిద్ధప్ప, అశోక్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో సిపిఎం నాయకులు పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సావిత్రమ్మ, ఓ.నల్లప్ప మాట్లాడుతూ అధిక ధరలు, నిరుద్యోగం, మహిళలు, పిల్లలు, దళితులపై దాడులు, అత్యాచారాలు, జమిలి ఎన్నికలు, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ, విద్యుత్ ఛార్జీల పెంపు, తదితర ప్రజా సమస్యలపై ప్రజాపోరు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఈనెల 14న కలెక్టర్ కార్యాలయం, మండల కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి చంద్రకళ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సోము, సిపిఎం మండల కార్యదర్శి శివశంకర్, రైతుసంఘం మండల కార్యదర్శి రాము, ఐద్వా మండల కార్యదర్శి రాజేశ్వరమ్మ, ఆవాజ్ మండల కార్యదర్శి వలి, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రపంచ స్థాయి నైపుణ్యాలపై దృష్టి సారించాలి

'ఎస్‌వి' రజతోత్సవంలో ఎస్‌కెయు రెక్టార్ జి.వెంకటనాయుడు

ప్రజాశక్తి-అనంతపురం

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రెక్టార్‌ను సన్మానిస్తున్న ఎస్‌వి కళాశాల ఛైర్మన్ సోమశేఖర్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ చక్రధర్‌రెడ్డి

యుజీ విద్యార్థులు ప్రపంచ స్థాయి నైపుణ్యాలపై దృష్టి సారించాలని ఎస్‌కెయు రెక్టార్ జి.వెంకటనాయుడు పిలుపునిచ్చారు. స్థానిక ఎస్‌వి డిగ్రీ, పిజి కళాశాల రజతోత్సవ వేడుకలను ఆదివారం నగరంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకటనాయుడు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం సజనాత్మకత, వినూత్న ఆలోచనలతో ముందుకెళ్లాలన్నారు. ఆలోచనలను గెలుపు వైపు మళ్లిస్తే విజయం సాధించవచ్చన్నారు. కళాశాల ఛైర్మన్ సి.సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 1999లో కళాశాల స్థాపించినప్పుడు 111 మంది విద్యార్థులతో ప్రారంభమైందన్నారు. ఆ సంఖ్య నేడు 3వేలమందికి చేరిందన్నారు. ఇందుకు కారణం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే అన్నారు. అంతేగాకుండా కళాశాలలో అత్యాధునిక సౌకర్యాలు, అనుభవజ్ఞులైన అధ్యపకులతో బోధన చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం బ్రాంచిల వారీగా టాప్పర్లకు చెక్కులు అందజేశారు. తర్వాత వివిధ పోటీల విజేతలకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెయు రిజిస్ట్రార్ రమేష్‌బాబు, కళాశాల వైస్‌ఛైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌ఎవి.ప్రసాద్, మాజీ ప్రిన్సిపాల్ వై.మధుసూదన్‌రెడ్డి, కె.సరిత, సొసైటీ ట్రేజరర్ రామసుబ్బమ్మ, సెక్రటరీ సి.సౌజన్య, ఇసి మెంబర్ హిమబిందు, మాజీ పీడీ కె.కొండారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసులు, ఎఒ .శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుత్తి

నూతనంగా నియమితులైన కమ్మసేవాసంఘం సభ్యులు

కమ్మ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని గుత్తిలో ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని సర్ థామస్ మన్రో సత్రంలో కమ్మ సేవాసంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మ సేవాసంఘం మండల అధ్యక్షులుగా గోపినేటి సురేంద్ర నాయుడు, గౌరవాధ్యక్షులుగా పయ్యావుల కేశన్న, ఉపాధ్యక్షులుగా సర్పంచి పాటిబండ్ల భరత్ కుమార్, జి.నారాయణస్వామి, ఎల్లాటి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి న్యాయవాది ఎస్.మల్లికార్జున నాయుడు, సహాయ కార్యదర్శి ఎన్.గిరిప్రసాద్ నాయుడు, కోశాధికారి పి.రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమ్మ సేవా సంఘం అభివద్ధికి పాటుపడతామని నూతనంగా ఎన్నుకున్న నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మ సేవాసంఘం నాయకులు ఎంకె.చౌదరి, ఎన్.కేశవనాయుడు, కోనంకి కృష్ణ, బోర్‌వెల్ నాగరాజు, నరేంద్రచౌదరి, లక్ష్మణ్‌చౌదరి, కృష్ణారావు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-ఉరవకొండ

జాతీయ బాలల దినోత్సవం- 2024 పురస్కరించుకుని నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం సెలవు దినాల్లో పట్టణంలోని ప్రభుత్వ కరిబసప్పస్వామి హైస్కూల్‌లో విద్యార్థులకు కళలు, నృత్యం పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా గానం, నృత్యం, నాటిక, సంప్రదాయ దుస్తులు ధరించడం, నీతిపద్యాలు, నీతికథలు, శ్లోకాలు, ఏకపాత్రాభినయం, ముఖాభినయం, పోటీలు నిర్వహించారు. విజేతలకు బాలల దినోత్సవం రోజు బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ తొలిదైవం వ్యవస్థాపకులు రాజశేఖర్, విశ్రాంత హెడ్‌మాస్టర్ బాషా, సునీత, జ్యోతి, శ్రీదేవి, నిర్మల, భాగ్య, యుగంధర్, శ్రీనివాస్, బాషా, వేణుగోపాల్, నూర్, యుగంధర్, రాజశేఖర్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల ఉద్యమకారుడు ప్రొఫెసర్ సాయిబాబా

ప్రజాశక్తి-గుంతకల్లు

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

పీడిత ప్రజల ఉద్యమకారుడు దివంగత ప్రొఫెసర్ జిఎన్.సాయిబాబా అని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం స్థానిక న్యూ డెమొక్రసీ పార్టీ కార్యాలయంలో ఐఎఫ్‌టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ అధ్యక్షతన సాయిబాబా సంస్మరణ సభ నిర్వహించారు. ఇందులో భాగంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి రమేష్, పట్టణ పేదల సంఘం కార్యదర్శి జిలాన్, డివైఎఫ్ఐ కార్యదర్శి సురేష్, ఒపిడిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు, ఎపిసి ఎల్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, సిటిజన్ ప్రోగ్రెసివ్ ఫోరం కార్యదర్శి తారకేష్, సంచారజాతుల రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లాల కార్యదర్శి స్వామిదాస్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు యేసురత్నం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'బాలల పండుగ'

ప్రజాశక్తి-అనంతపురం

సమాజ క్రాంతి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో 'కుందుర్పి బాలల పండుగ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు స్ఫూర్తిదాయకమైన పాటలు, పద్యాలు, ఉపన్యాసం, కథలు, మట్టి బొమ్మలు, పర్యావరణ స్పృహ కలిగించే చిత్రాలతో అందరినీ ఆకట్టుకున్నారు. తర్వాత విద్యార్థును తరగతుల వారీగా జూనియర్, సీనియర్లుగా విభజించి ఉపన్యాసం, పద్యం, పాటలు కథలు, చిత్రలేఖనం, మట్టితో బొమ్మలు తయారు చేయడం వంటి పోటీలు నిర్వహించారు. విజేతలకు బాలలదినోత్సవం సందర్భంగా బహుమతులు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు టి.రాజు, జగదీష్, ఉమాదేవి కోఆర్డినేటర్లు శ్రీకాంత్, దిలీప్, ఉపాధ్యాయులు నాగరాజు, అనిత, వరలక్ష్మి, మంజుల, శైలజ, ఆశాలక్ష్మి,చంద్ర,గిరి ప్రసాద్, ట్రస్టు సభ్యులు సాయి, అఖిల్ ప్రసాద్, మంజునాథ్, సావిత్రమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల పండుగలో పాల్గొన్న విద్యార్థులు

రతన్‌టాటాకు నివాళి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గంరూరల్

రతన్‌టాటాకు నివాళులర్పిస్తున్న దృశ్యం

పట్టనంలోని చల్లా కాంప్లెక్స్‌లో వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చల్లా రాజశేఖర్ అధ్యక్షతన రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ మాట్లాడుతూ రతన్ టాటా మృతి దేశానికే తీరని లోటు అన్నారు. దేశానికి అనేక సేవలు చేసిన రతన్‌టాటాకు భారత ప్రభుతం భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లింగప్రసాద్, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, స్ఫూర్తి ఫౌండేషన్ ఛైర్మన్ నాప నరసింహులు, బిఎస్‌ఎన్‌ఎల్ ఇంజినీర్ నారాయణ, ఎస్‌టియు నాయకులు మల్లికార్జున, సతీష్ కుమార్, రోజ్లీ రాజేష్, ఆర్‌టిసి కంట్రోలర్ మర్రిస్వామి, చాపిరి హనుమంతురెడ్డి, ఉత్తమ వ్యాయామఉపాధ్యాయులు కిరణ్, మహిళా సంఘం అధ్యక్షురాలు సెలిన బాబా, వెటర్నరీ మల్లి, ఉద్దేప్‌సింహా, తదితరులు పాల్గొన్నారు

ఒకచోటు చేరిన పూర్వ విద్యార్థులు

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-యాడికి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. ముఖ్య అతిథులుగా పూర్వపు ఉపాధ్యాయులు విజయభాస్కర్‌రెడ్డి, కేశవరెడ్డి, సుబ్బారెడ్డి, శేషప్ప, యాడికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా దాదాపు 44 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తర్వాత ఒకరినొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ ఎవరెవరు ఏం చేస్తున్నారో ఆరాతీశారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శివషణ్ముఖరెడ్డి, ధ్రువ నారాయణ, భాస్కర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ఆదిరెడ్డి, సారెడ్డి రామశేఖర్‌రెడ్డి, దేవేంద్రనాయుడు, ఆదిశేషయ్య, లక్ష్మిరెడ్డి, మద్దాల ఈశ్వరయ్య, నజీర్, భువనేశ్వరి, కుళ్లాయమ్మ, వెంగమాంబ, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

పెద్దవడుగూరు : అనారోగ్యంతో మృతిచెందిన మండలంలోని మిడుతూరులో టిడిపి సీనియర్ నాయకుడు రాధాకృష్ణారెడ్డి (80)కి తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి ఆదివారం సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. రానున్న రోజుల్లో కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



నివాళులర్పిస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి-శింగనమల

మండలవ్యాప్తంగా ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదివారం ఒక ప్రకటనలో తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య, ఎస్ఐ శరత్‌చంద్ర హెచ్చరించారు. ముఖ్యంగా మండల పరిఘధిలోని కల్లుమడి, తరిమెల, నిదనవాడ, రాచేపల్లి, ఇరువెందుల, సలకంచెరువు, ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి, పెరవలి, పెద్దజలాలపురం, సోదనపల్లి, చీలేపల్లి, జూలాకాలువ, తదితర ప్రాంతాల్లో ఉన్న వంకల నుంచి ఇసుక తరలించకూడదన్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల పరిధిలో గ్రామ రెవెన్యూ అధికారులు పహారా కాస్తున్నారన్నారు. కావున ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించాలని చూస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థులకు 'ఆధార్' అవస్థలను తప్పించాలి

ప్రజాశక్తి-పామిడి

విద్యార్థులకు ఆధార్ కార్డు సమస్యలను పరిష్కరించాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ హాస్టల్ ఆవరణలో దివ్యాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ అప్‌డేట్ విషయంలో విద్యార్థులు, దివ్యాంగులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆధార్‌లో ఉన్న తప్పుల కారణంగా విద్యార్థులు తల్లిదండ్రులు పనులు మానుకుని సచివాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. అంతేగాకుండా వీరి బాధలను ఆసరాగా తీసుకున్న కొందమంది వేలకు వేలు వసూలు చేస్తున్నారన్నారు. వెంటనే వాటిని అరికట్టి ఆధార్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్, మనోజ్, గోవర్ధన్, రామాంజనేయులు, మణికంత, రాజశేఖర్‌యాదవ్, అంజి, శీను, తదితరులు పాల్గొన్నారు.

13న శింగనమల చెరువులో తెప్పోత్సవం

శింగనమల : మండల కేంద్రంలోని రంగరాయల చెరువులో ఈనెల 13వతేదీన బుధవారం తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వేద పండితులు సుబ్బరంగయ్య స్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి కార్తీకమాసంలో చెరువులో తెప్పోత్సవం నిరన్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ప్రజలు, మండల ప్రజలు, ఆయకట్టు రైతులు, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో తెప్పోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి, రవికుమార్ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలు, భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ముస్లిములకు మైనార్టీ దినోత్సవ శుభాకాంక్షలు

నార్పల : ముస్లిం మైనారిటీలు, మతపెద్దలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదివారం ఒక ప్రకటనలో మైనార్టీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ నుంచి ప్రస్తుతం సిఎం చంద్రబాబు వరకూ ముస్లిం మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఏర్పాటు, హజ్ హౌస్, సబ్సిడీ రుణాలు, దుల్హన్ పథకాలు, రంజాన్ తోఫా, కుట్టు మిషన్లు, మసీదుల మరమ్మతులుకు ఆర్థిక సహాయం, తదితర అభివద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు.

అహుడా ఛైర్మన్‌కు పలువురు అభినందనలు

ప్రజాశక్తి-అనంతపురం



పవన్‌కళ్యాణతో టిసి వరుణ్

అనంతపురం - హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అహుడా) ఛైర్మన్‌గా అనంతపురం జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్‌ను నియమించడంతో జిల్లావ్యాప్తంగా జనసేన నాయకులు, కార్యకర్తల్లో హర్షం వ్యక్తమవుతోంది. టిసి.వరుణ్ ప్రజారాజ్యం పార్టీలో పవన్‌కళ్యాణ్ పిలుపుమేరకు యువ నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన టిసి వరుణ్ అంచలంచెలుగా పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా నాయకుడిగా ఎదిగారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలో జనసేన పార్టీకి ఆయన మార్గదర్శకం వహించారు. ఆయన సేవలను గుర్తించిన జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించింది. రాష్ట్రంలోనే జనసేన పార్టీ బలంగా ఉన్న జిల్లాల్లో అనంతపురం జిల్లా ఒకటి. అంతేకాదు పార్టీ బలోపేతంలో భాగంగా జనసేన పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా.. పైలెట్ ప్రాజెక్టుగా అనంతపురం జిల్లా నుంచి ప్రారంభించడం జనసేన అధిష్టానానికి ఆనవాయితీగా వచ్చింది.

స్థిత ప్రజ్ఞతకు ప్రతీక టిసి వరుణ్

దేశ విదేశాల్లో విద్యను అభ్యసించి వ్యాపార రంగంలో రాణిస్తున్న టీసీ వరుణ్‌కు రాజకీయాల్లో ఎన్నో ఎదురు దెబ్బలు తగిలాయి. వాటన్నిటిని ఖాతర్ చేయకుండా.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ బలమైన నాయకుడిగా ఎదుగుతూ వచ్చారు. పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యంగా పనిచేస్తూ వచ్చారు. గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం అర్బన్ టికెట్ దాదాపు ఖరారు అయిందనుకున్న క్రమంలో చివరి నిమిషంలో కూటమి ధర్మంలో భాగంగా టిడిపికి కేటాయించినప్పటికీ టి సి వరుణ్ ఎంతో హుందాగా వ్యవహరించారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యూహానికి అనుగుణంగా తాము నడుచుకుంటామని కూటమి అభ్యర్థి విజయానికి కషి చేశారు. ఎంతోమంది అవమానపరిచినా.. అవహేళన చేసినా.. అనంతపురం జిల్లా జనసేన పార్టీని ముందుండి నడిపిస్తూ.. స్థితప్రజ్ఞతకు ప్రతీకగా వరుణ్ నిలిచారని.. అందుకే జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మనసులో వరుణ్ కు ఎప్పుడూ స్థానం ఉంటుందని, అహుడా ఛైర్మన్ పదవి రావడం ద్వారా మరోసారి విస్పష్టమైంది.

జనసేన నాయకులు, కార్యకర్తల సంబరాలు

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అనంతపురం జనసేన పార్టీ నాయకులు పలు నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో రెండవ విడతలో ప్రభుత్వం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల జాబితాలో జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్‌కు అహుడా ఛైర్మన్ పదవి కేటాయిస్తూ ప్రకటన రావడంతో జనసేన పార్టీ జిల్లా నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

నేరాలు ఘోరాలు

ఫర్టిలైజర్ దుకాణంలో చోరీ

ఉరవకొండ : పట్టణంలోని బాలాజీ సినిమా థియేటర్ సమీపంలో ఉన్న మహదేవ్ ఫెర్టిలైజర్ దుకాణంలో ఆదివారం తెల్లవారుజామున చోరీ జరిగింది. షాపు షట్టర్ తాళాలు పగులగొట్టి దొంగలు లోపలికి ప్రవేశించి క్యాష్‌బాక్స్‌లోని రూ.90వేల నగదును ఎత్తుకెళ్లారు. అయితే చోరీ జరిగిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాలలో రికార్డయ్యాయి. ఇద్దరు దొంగలు వచ్చి షట్టర్ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి డబ్బులు ఎత్తుకెళ్లి దృశ్యాలు స్పష్టంగా కనిపించాయి. సీసీ పుటేజీ ఆధారంగా పోలీసులు దొంగలను గుర్తించే విధంగా చర్యలు చేపట్టారు. దుకాణం యజమాని రాము ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.



చోరీ సీసీ పుటేజీ

బెస్త కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఉరవకొండ

కార్పొరేషన్ ఏర్పాటు చేసి బెస్తల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని భారత చైతన్య యువజన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బెస్త పవన్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర జనాభాలో 17శాతం కలిగి 14 ఉపకులాలుగా ఉన్న గంగపుత్రులకు బెస్త కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. గత ప్రభుత్వం పేరుకు మాత్రమే బెస్త కార్పొరేషన్ ఏర్పాటు చేసింది తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తన రెండవ జాబితాలో కేవలం అగ్నికుల క్షత్రియ,వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ల మాత్రమే ప్రకటించిందన్నారు. బెస్త కార్పొరేషన్ ప్రకటించకపోవడం దురదృష్టకరమన్నారు. మొదటిసారిగా రాయలసీమ జిల్లాలలో ఉరవకొండ నియోజకవర్గంలో బెస్తలకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించిన వ్యక్తి భారత చైతన్య యువజన పార్టీ అన్నారు. కావున వెంటనే బెస్త కార్పొరేషన్ ప్రకటించి రాయలసీమ జిల్లాల బెస్తలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.

దాబాల్లో మద్యం విక్రయిస్తే చర్యలు

పెద్దవడుగూరు : మండలంలోని పలుగ్రామాల్లో ఉంటున్న దాబాల్లో మద్యం విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు. ఆదివారం స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో దాబా యజమానులతో ప్రత్యేకంగా చర్చించారు. ప్రస్తుతం కాశేపల్లి, మిడుతూరు, క్రిష్టిపాడు, గుత్తిఅనంతపురం, అప్పేచెర్ల, పెద్దవడుగూరు గ్రామాల్లోని దాబా హోటళ్లలో మద్యం విక్రయాలు చేయరాదని సూచించారు. ఆయన వెంట ఎఎస్ఐ నారాయణనాయక్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థి చికిత్సకు ఆర్థికసాయం

రాయదుర్గం : ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన రెండవ తరగతి విద్యార్థి కావలి గౌతమ్‌కు రాయదుర్గం పోలీసులు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. గౌతమ్ తండ్రి ప్రభాకర్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుండగా కుమారుడు గౌతమ్ ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ చికిత్సకు రోజుకు కొన్ని వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. దీంతో సిపిఐ పట్టణ కార్యదర్శి కొటేష్ విజ్ఞప్తి మేరకు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జయనాయక్, ఎస్ఐ బాలరాజు సిబ్బంది పోలీస్ శాఖ తరపున ఆర్థికసాయం చేశారు.

డాన్స్ పోటీల్లో గుత్తి కళాకారుల ప్రతిభ

ప్రజాశక్తి-గుత్తి

హైదరాబాదులోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన డాన్స్ పోటీల్లో గుత్తి పట్టణంలోని ఆర్ఆర్ డాన్స్ అకాడమీకి చెందిన కళాకారులు ప్రతిభను చాటారు. విశ్వ ఆర్ట్స్, ఆర్యే కళా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన నృత్యోత్సవాలలో ఆర్ఆర్ డాన్స్ అకాడమీకి చెందిన రితిక, కుట్టపల్లి భార్గవ్, శర్వానంద్, రాహుల్, భార్గవనాయుడు పాల్గొని ఉత్తమ ప్రతిభను చాటి ఇంగ్లీష్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు చేసుకున్నారు. ప్రముఖ నత్య గురువు డాక్టర్ తాళ్లపాక సందీప్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ డాన్స్ అకాడమీ నిర్వాహకుడు డాన్స్ మాస్టర్ రవి మాట్లాడుతూ తమ కళాకారులు ఇంగ్లీష్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు కావడం సంతోషకరమన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీనరసింహా స్వామి ఆలయ నిర్మాణానికి మాజీ ఎంపిపి ఆకుల అరుణమ్మ, ఆంజనేయులు దంపతులు ఆదివారం రూ.15వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈమేరకు ఆలయ ఆవరణలో ఆలయ అర్చకులు బ్రహ్మేంద్రస్వామికి నగదును అందజేశారు.

విరాళం అందజేస్తున్న ఆకుల అరుణమ్మ, ఆంజనేయులు దంపతులు

ఎంఎస్.రాజుకు అభినందనలు

ప్రజాశక్తి-నార్పల

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజును టిడిపి నాయకులు ఆకుల బాబు ఆదివారం అనంతపురంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎస్.రాజును కలిసిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, ఇస్మాయిల్, ప్రదీప్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్.రాజును సన్మానిస్తున్న ఆకుల బాబు

ఎంఎస్.రాజుకు బొకే అందజేస్తున్న రామాంజనేయులు

పామిడి : టిటిడి పాలకమండలి సభ్యుడు ఎంఎస్.రాజును వడ్డెర సాధికార జిల్లా సెక్రటరీ వలిపి రామాంజనేయులు ఆదివారం అనంతపురంలోని స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేను టిటిడి పాలకమండలి సభ్యుడిగా నియమించడం పట్ల సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనంతపురం

రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ఎస్‌టియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలల గడుస్తున్నప్పటికీ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. వెంటనే ప్రత్యేక చొరవ చూపి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కన్వీనర్ ఫణి భూషణ్, రాష్ట్ర కౌన్సిలర్ శివయ్య ఆచారి, మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయ వాణి కో కన్వీనర్ జి.కిషోర్, జిల్లా కార్యదర్శి జి.మల్లికార్జున, మండల నాయకులు చంద్రశేఖర్ స్వామి, రామక్రిష్ణ, ఆర్‌కె నాయుడు, నరసింహులు, కృష్ణప్ప, రమేష్, వెంకటేష్, గంగాధర్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు

రాయదుర్గం : రాయదుర్గం నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక శిబిరానికి 222 దరఖాస్తులు వచ్చినట్లు ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సుజాత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ నమోదుకు 95, తొలగింపులకు 59, సవరణలకు 52, పోలింగ్ కేంద్రం బదిలీకి 16 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

బ్రహ్మసముద్రం : మండల పరిధిలోని గొంచిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఇఆర్ఒ సుమతి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె వెంట డిప్యూటీ తహశీల్దార్ శ్రీనాథ్, ఆర్ఐ నాగిరెడ్డి, సూపర్వైజర్లు, బిఎల్ఒలు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

దూదేకుల ఉద్యోగుల సంఘం సమావేశం

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురంలోని దూదేకుల సంఘం కార్యాలయంలో అధ్యక్షులు మస్తాన్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా భవిష్యత్తులో దూదేకుల యువకులకు ఉద్యోగ కల్పన చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోనే విధంగా కులపెద్దల సాయంతో కార్యాచరణ రూపొందించారు. ఈ సమావేశంలో దూదేకుల సంఘం ప్రధాన కార్యదర్శి డి.షేక్షావలి, ఖాసీం, బ్రహ్మం, మహబూబ్ సాహెబ్, మోపూరి రఫీ, ఖాసీంసార్, కెప్టెన్ షేకన్న, హుస్సేనయ్య, నబిరసూల్, రఫీ టీచర్, బాషా, రాజకుళ్లాయప్ప, రఫీ టీచర్, వన్నూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ మహోత్సవాలు

ప్రజాశక్తి-బెలుగుప్ప

మండల కేంద్రంలో వెలిసిన వరసిద్ధ వినాయక ఆలయం ప్రాంగంలో ఆదివారం ఉదయం మలయాళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగ సరస్వోహన్ అమృతస్థాలతో స్వామివారికి అష్టద్రవ్య మహాగణపతి హోమం వాస్తు పూజ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం వాస్తుబలి, వాస్తుహోమం చేశారు. తర్వాత ఆలయం ప్రాంగం ముందు ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలయాళ వేద పండితులు పంచాంగం రాంబాబుస్వామి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

హోమం చేస్తున్న అర్చకులు, భక్తులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎస్ఎస్ బిఎన్ హై స్కూల్ లో నిర్వహించిన 2007-08 ఎనిమిది బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం అట్టహాసం నిర్వహించారు. ఆదివారం ఎస్ఎస్ బిఎన్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు, ప్రస్తుత ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ఈరోజు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మేం విద్యను నేర్పిన విద్యార్థులు తమ కళ్ళముందే ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడడం మాకు ఎంతో ఆనందపరిచే విషయం అన్నారు. అదేవిధంగా మీ పూర్వ విద్యార్థులు అందరూ కలిసి మీ బ్యాచ్లో అత్యంత ఆర్థికంగా, అనారోగ్యపరంగా ఇబ్బంది పడుతున్న మిత్రులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. చివరిగా విద్యార్థుల ఆత్మీయ పలకరింపులు, సాంస్కృతి కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఒకచోట చేరిన పూర్వ విద్యార్థులు

ఉర్దూ భాషాభివృద్ధికి కృషి

జాతీయ సెమినార్‌లో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం

రాష్ట్రంలో ఉర్దూ భాషాభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని పలువురు వక్తలు తెలిపారు. కడపలోని ఎస్‌కెఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ ఉర్దూ సెమినార్ ఆదివారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడు తూ ఉర్దూ భాష అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామ న్నారు. అనంతరం జాతీయస్థాయిలో ఉర్దూ భాషకు జరుగుతున్న అన్యాయం.. ప్రస్తుత పరిస్థితుల ప్రభావాలపై చర్చాగోష్ఠి, సమస్యల పరిష్కారంపై వివిధ స్థాయిలో చర్చించారు. ఈ కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు అమీర్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సలీంబాషా, కాంగ్రెస్ నాయకులు నజీర్, తిరుపతి యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సత్తార్‌సాహెబ్, ఎస్‌టియు నాయకులు ఇలియాజ్, అనంతపురం పుట్టపర్తి జిల్లాల నుంచి అంజుమన్ ఉర్దూ అభివద్ధి సంఘం తరఫున ప్రతినిధులు వై.ఫక్రోద్దీన్, హిదాయతుల్లా, అబూబకార్, వారీస్, ఉన్న రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-కుందుర్పి

మండల పరిధిలోని ఎనుములదొడ్డి గ్రామంలో పుష్పగిరి ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పుష్పగిరి ఆసుపత్రి వైద్యులు దాదాపు వందమందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరితో 38 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సక్షం దివాంగుల మంజుయాదవ్, సజ్జల వెంకటేశులు, కూటమి సభ్యులు శేఖర్‌గౌడ్, చాంద్‌బాషా, ఎంపిటిసి మమత మల్లికార్జున, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, కో కన్వీనర్ గంగాధర్, సక్షం ప్రతినిధులు భాస్కర్, అనుమేష్, సజ్జల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరంలో పాల్గొన్న ప్రజలు

బదిలీ ఉద్యోగికి సన్మానం

పంచాయతీ సెక్రటరీని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

పామిడి : స్థానిక పంచాయతీలో సెక్రటరీకి విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న చంద్రశేఖర్‌ను ఆదివారం అనంతపురంలోని ఆయన స్వగృహంలో వైసిపి నాయకులు ఘనంగా సత్కరించారు. సన్మానించిన వారిలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, కత్రిమల సర్పంచి చంద్రశేఖర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, కృష్ణారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రామచంద్ర, రమణ, నీలకంఠారెడ్డి, జనార్దన్‌రెడ్డి, నగేష్‌యాదవ్, రజాక్‌వలి, సాలెహా, హరి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

టిప్పుసుల్తాన్‌కు నివాళి

రాయదుర్గం : టిప్పు సుల్తాన్ జయంతిని పురస్కరించుకుని మజ్లిస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆత్మకూరు వీధిలో ప్రభుత్వ ఖాజీ మొహమ్మద్ సైపుల్లా ఫాతెహా పఠనం చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు సర్దార్ వలి, కాలనీవాసులు ఎం.అబ్దుల్ హమీద్, సిద్ధిక్, దాదాపీర్, ఫారూఖ్, అల్లాబకాష్, మొహమ్మద్, ముస్తఫా, అతిఖ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.